

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 32 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 02, జనవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

# మోసగాళ్ల చేతిలో గోస..

# పడుతున్న ప్రజలు




**ప్రజాసేవపై ఇంతటి వివక్షత ఎందుకు**

**కొత్త ఏట ప్రజాసేవ ముందుకు సాగేనా !**

**అప్పులు పెరిగిపోతున్నాయి ప్రజా సేవలు తగ్గిపోతున్నాయి**

**వ్యాపారాల మోజులో పడి ప్రజా సేవలు మర్చిపోతున్నారు**

**ప్రభుత్వ అధికారుల పనితీరైతే చెప్పడానికే వశపడడం లేదు**

**పైసా వసూళ్లకు పాల్పడుతున్నది ఎవరు**

**ప్రజలకు మంచి రోజులు వచ్చేటప్పుడు**

**కొత్త సంవత్సరం "గోలె" మత్తు కిక్కు మామూలుగా లేదు**

**సర్పంచ్ ఎన్నికల్లో బయటపడ్డ ప్రజా వ్యతిరేకత**


**తెలంగాణ రాష్ట్రంలో మత విద్వేషాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి**

**విశ్వవిద్యాలయాల్లో ఆర్ఎస్ఎస్ పేరు చెప్పుకొని కీచకులు దోచుకుంటున్నారు : డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్) :-**

కొత్త ఏట ఆరంభంలో కిక్కు వేట పెరిగిందని డాక్టర్ బరిగెల శివ అన్నారు.దేశవ్యాప్తంగా మోసగాళ్ల చేతిలో గోసపడుతున్న ప్రజలను ఆదుకునే నాధుడు లేకుండా పోతున్నారన్నారు.నూతన సంవత్సరం పేరు మీద కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే 1, 230 కోట్ల మద్యం తాగిన తెలంగాణ ప్రజలు ఎంతో గొప్పోళ్ళు అన్నారు.అసలే దేశం మోసగాళ్ల చేతిలో ఇరుక్కుని తెగ ఇబ్బందుల ఫాలవుతుందని భావిస్తున్న తరుణంలోనే వ్యాపారాల మోజులో పడి రాజకీయ నాయకులు ప్రజా సేవలను పూర్తిగా విస్మరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రకటనలకే పరిమితమైపోతున్న ప్రజాసేవ అంతరంగాల్లో విపరీతమైన గోసపడుతుందని సూటిగా తెలియజేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారాన్ని పెంచి జిఎస్టి పేరున తెగ దోచుకుంటున్నారని నిత్యవసరాల ధరలైతే ఆకాశానికి చేరిపోయాయన్నారు.గ్యాస్ ధరలు పెట్రోల్ ధరలు డీజిల్ ధరలు బంగారం ధరలు వెండి ధరలు ఇతర దేశాలతో పోలిస్తే భారత దేశంలో దోచుకోవడానికి పెంచబడ్డట్లుగా కనిపిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలకు సొంత నిర?యాలను తీసుకునే హక్కులు చట్టంలో కల్పించబడినప్పటికిని సాధారణ ప్రజలకు వ్యతిరేకంగా పెరుగుతున్న రేట్లను కేంద్ర ప్రభుత్వంతో సరి సమానంగా కొనసాగిస్తూ కొంతమంది ప్రజాప్రతినిధులు మరికొంతమంది ప్రభుత్వ అధికారులు పైసా వసూళ్లకు పాల్పడుతున్నారని తెలంగాణ ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు.ప్రజాసేవలో నటిస్తున్నది ఎవరు ప్రజాసేవ కోసం నిలబడుతున్నది ఎవరో ప్రజలు ఇంకా పసిగట్టలేకపోతున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రం వ్యాపారస్తులకు అడ్డా కేంద్రంగా మారిపోయి షాపింగ్

- మిగతా 2లో..






**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్



## మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే వీళ్లిద్దరినీ రాళ్లతో కొట్టి చంపుతారు: సీఎం రేవంత్ రెడ్డి

**రాజకీయ ప్రయోజనాల కోసమే కేసీఆర్ జలవివాదాన్ని రెచ్చగొడుతున్నారన్న రేవంత్**

**గత ప్రభుత్వం తెలంగాణకు 34 శాతం వాటాకే అంగీకరించి అన్యాయం చేసిందని ఆరోపణ**

**కేసీఆర్, హరీశ్‌ల సంతకాలు తెలంగాణ పాలిట మరణ శాసనం అన్న రేవంత్**

**'నీళ్లు-నిజాలు' పేరుతో ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతలకు అవగాహన కార్యక్రమం**

**జలవివాదాల అంశంపై కాంగ్రెస్ ముఖ్య నేతలతో సీఎం ఉన్నత స్థాయి సమావేశం**

2

## నూతన సంవత్సరం..

## తెలంగాణలో రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు

**డిసెంబర్ చివరి మూడు రోజుల్లో రూ.1.000 కోట్ల మద్యం విక్రయాలు**

**చివరి మూడు రోజుల్లో 8.30 లక్షల కేసుల లిక్కర్, 7.78 లక్షల కేసుల బీర్ల విక్రయాలు**

**డిసెంబర్ 30న రూ.520 కోట్ల అమ్మకాలు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

నూతన సంవత్సరం సందరరేగా తెలంగాణ రాష్ట్రంలో మద్యం విక్రయాలు భారీగా నమోదయ్యాయి. డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో కలిపి మూడు రోజుల్లోనే సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువైన మద్యం అమ్ముడైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ మూడు రోజుల్లో 8.30 లక్షల కేసుల లిక్కర్, 7.78 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరిగాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఆరు రోజుల్లో మొత్తం రూ.1,350 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 30న రికార్డు స్థాయిలో రూ.520 కోట్ల అమ్మకాలు జరగగా, 31న రూ.370 కోట్ల విక్రయాలు నమోదయ్యాయి. తెలంగాణలో డిసెంబర్ మొదటి పదిహేను రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా కూడా మద్యం విక్రయాలు అధికంగా జరిగాయి. డిసెంబర్ నెలలో నూతన సంవత్సర వేడుకలతో పాటు పంచాయతీ ఎన్నికలు కూడా ఉండటంతో 2024 డిసెంబర్‌తో పోలిస్తే మద్యం విక్రయాలు రూ.1,349 కోట్లు అధికంగా జరిగాయి.



## కొత్త ఏడాదిలోనూ ధరల పరుగులు

**స్వల్పంగా పెరిగిన బంగారం.. తగ్గిన వెండి**

వివరాలు 2లో

## మనీలాండరింగ్ కేసులో ఇడి దాడులు

**న్యూఢిల్లీ,జనవరి1(జై భీమ్ న్యూస్):** మనీలాండరింగ్ కేసుకు సంబంధించి స్వర్వప్రియ విహార్ ప్రాంతంలో ఉన్న అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరుల ఇండ్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో కళ్లు చెదిరేలా డబ్బులు, బంగారు నగలు బయటపడ్డాయి. లెక్కల్లో చూపించని రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వజ్రాలు ఉన్న సూట్‌కేసు,35 కోట్ల రూపాయల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ మొత్తం కలిపి సుమారు రూ.48 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఈడీ తెలిపింది. ప్రస్తుతం అమన్ కుమార్, ఇందర్జీత్ సింగ్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో ఇందర్జీత్ ప్రైవేట్ ÷నాన్షియర్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ డబ్బులు కూడబెట్టినట్లు సమాచారం. ఇందర్జీత్ సింగ్ ఐంఇ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సోదాల సందర్భం గా డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులు కౌంటింగ్ మిషన్ తెప్పించినట్లు తెలుస్తుంది. సందర్జీత్ యాదవ్,అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15 కి పైగా ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నాడన్న కారణంగా ఆయుధాల చట్టంతో పాటు ఇతర కేసులు నమోదు చేసి, చార్జిషీట్లు కూడా దాఖలు చేశారు అధికారులు. ప్రస్తుతం ఈ డబ్బుల, నగలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పటిష్ట చర్యలు

**ట్రాఫిక్ పోలీసుల విస్తృత ఏర్పాట్లు**

**పలువురిపై కేసులు నమోదు**

6

# మోసగాళ్ల చేతిలో “గోస” పడుతున్న ప్రజలు

మొదటి పేజీ తరువాయి

మాల్స్ పేరున నడిరోడ్లపై ప్రజలు నిలబెట్టి దోచుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలకు మంచి రోజులు వచ్చేది ఎప్పుడో గాని ప్రభుత్వ అధికారుల పనితీరుకైతే చెప్పడానికి వశపడడం లేదన్నారు.ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ డిడిల శాఖలు దివాలా తీస్తున్నాయని పెద్ద ఎత్తున విమర్శించారు.వ్యాపారాలతో వేల కోట్ల రూపాయలు సంపాదించడం ఎలా సాధ్యమవుతుందో తెలియదు గానీ పలు ప్రభుత్వ శాఖలను అడ్డం పెట్టుకొని విపరీతమైన దోచుకొనుడుకు పాల్పడుతున్నారన్నారు.అధికారం ఉన్నంతకాలం దోచుకోవడమేనా కాస్త ప్రజలకు ఏమైనా సేవ చేసేది ఉందా అంటూ నిలదీశారు.తెలంగాణ రాష్ట్రంలో నైతే సర్పంచ్ ఎన్నికలతో ప్రజా వ్యతిరేకత ఒక్కసారిగా బయటపడిందని దానికి ప్రధాన కారణం నాయకుల మంత్రుల ఒంటెద్దు పోగొడలే కారణమన్నారు.రాష్ట్రంలో మతవిద్వేషాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని వాటిని నిలుపుదల చేయాల్సిన ప్రభుత్వం ఏకంగా విశ్వవిద్యాలయాల్లో ఆర్ఎస్ఎస్ పేరు చెప్పుకొని కొంతమంది కీచకులు విచ్చలవిడిగా దోచుకుంటున్నారని ఆర్ఎస్ఎస్ సమావేశాలతో విశ్వవిద్యాలయాలు భ్రష్టు పట్టిపోతున్నాయన్నారు.విద్యార్థి సంఘాలు సభలు సమావేశాలు పెట్టుకుంటే ఒక రకమైన తరీఖ ఉంటుంది కానీ ఏకంగా అధ్యాపకులే విశ్వవిద్యాలయాలను ఆర్ఎస్ఎస్ సంస్థ కోసం గుత్త పట్టినట్టుగా అమ్మేసే ప్రయత్నం చేస్తుంటే ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరుతున్నట్టుగా వ్యవహరిస్తుందన్నారు.పైగా కీచకులే రోజుకో కరపత్రంతో వీసీలు రిజిస్ట్రార్ల చుట్టూ తిరుగుతూ పోస్టర్లను రిలీజ్ చేయిస్తూ వాటిని సంస్థ గ్రూపులలో పెట్టుకొని చందాల వసూళ్లకు పాల్పడుతున్నారని తెలంగాణ సమాజం గట్టిగా మందలిస్తుందన్నారు.డబ్బు సంపాదన కోసం రూటు మారుస్తున్న మోసగాళ్లను రూటు మారుస్తున్న కీచకులను ఇటు ప్రభుత్వ పెద్దలు అటు అధికార పెద్దలు ఎవరు పసిగట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.పైగా ఉన్నత అధికారుల ఫోటోలను డబ్బు సంపాదన కోసం వాడుకుంటున్న కీచకులు అక్రమ ఆస్తుల సంపాదనలో ఆరితేరిపోతున్నారన్నారు.ప్రభుత్వాలు పరొక్ట్ గా పని చేయగలిగితే కేంద్ర రాష్ట్రాల్లో ఇంతటి విపత్తు కాలాలు ఎందుకు ఏర్పడతాయన్నారు.మెల్లిమెల్లిగా ఒక్కొక్క సంస్థను కుల దోస్తుతున్నారని గుర్తు చేశారు.అధికారం అంటేనే దోచుకోవడానికి ఉపయోగించే మూల పరికరంగా వాడుకోవడం ఎంతటి మోసమో అలా దోచుకుంటున్న నాయకులకు ప్రజాప్రతినిధులకు అధికారులకు భవిష్యత్ కాలం పక్క తీర్పు చెబుతుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అధికారుల సుపుత్రులు నాయకుల సుపుత్రులు విచ్చలవిడి దోపిడి వ్యాపారాలకు పాల్పడుతూ సామాన్య ప్రజల రక్తాన్ని జ్యూస్ రసములాగా తాగుతున్నారని తీవ్రంగా విమర్శించారు.వాళ్ల వాళ్ల వ్యాపారాలకు అడ్డుపడుతున్న పేదలను పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని తొక్కిస్తూ అణిచివేయిస్తూ ప్రజల సొమ్మును నీళ్లల తాగుతున్నారన్నారు.ప్రస్తుతం ఏ నియోజకవర్గంలో చూసిన ఇసుక దందా మొరందంధాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని వాటిని ఐక్యవ్యాపారంగా కొనసాగిస్తున్న శక్తులు ఎవరంటూ నిలదీశారు.నూతన సంవత్సరం వేళ నాయకులంతా సంబరాల్లో మునిగి తేలుతుంటే ప్రజలు దుఃఖంతో బాధపడుతున్నారన్నారు.కొత్త సంవత్సరాలు వస్తూ పోతూ ఉంటాయి గానీ ప్రజల జీవితాలు వెలుగు చూసేది ఎన్నడంటూ సూటిగా ప్రశ్నించారు.ప్రజల ఆత్మగౌరవంతో పరాశకాలాడుతున్న ప్రజా పాలకులు దోసుకోవడమే టార్గెట్గా పెట్టుకున్నట్లుగా నూతన సంవత్సర సంబరాల రాబడి స్పష్టంగా వెల్లడిస్తుందన్నారు.సంవత్సరం చివరి దినాల్లో ప్రభుత్వం ద ృష్టికి వస్తున్న ప్రతి సమస్యను పరిష్కరించాల్సింది పోయి కులాల ప్రాతిపదికన అధికార కుర్చీలు వేయబడుతుండగా ప్రజల సమస్యలు పరిష్కరించబడేది ఎట్లా అంటూ నిలదీశారు.పైస సంపాదన కోసం నటించే అధికారులే 90శాతం పెరిగిపోతున్నారన్నారు.ప్రజల బాగోగులు ప్రభుత్వ వ్యవస్థలపై ఆధారపడి ఉంటాయని అలాంటిది ప్రభుత్వ అధికారులే ప్రజలను చీదరించుకుంటే ప్రజల సమస్యలు పరిష్కారం లభించేది ఎలా అంటూ నిలదీశారు.రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు లక్షల కోట్లకు పైబడి అప్పులు పెరిగిపోయాయని ప్రజాసేవ మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా మందకోడి సేవలు అందించబడుతున్నాయన్నారు.ప్రశ్నించే వ్యక్తులపై పగ పెంచుకునే సాహసం ప్రదర్శిస్తున్న ప్రజా పాలన నాయకులకు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం పని చేయగలిగితే ప్రభుత్వంపై ప్రశ్నించే తత్వం ఎందుకు ఏర్పడుతుందన్నారు.దేశంలో బిజెపి పాలిస్తున్న విధివిధానాలను తెలుగు రాష్ట్రాల్లో పాటిస్తూ ప్రజలకు మేలు చేసే దానికన్నా కీడు చేయడమే ప్రభుత్వాల పాలనలుగా పెట్టుకుంటున్నారన్నారు.దేశంలో మోసగాళ్లు పెరిగిపోయి దేశ ప్రజలను మోసగిస్తుంటే తెలుగు రాష్ట్రాల ప్రస్తుతం ప్రజల పరిస్థితులను బట్టి నాయకులను ఏమని సంబోధించాలో ప్రజలు నిర్ధారించుకోవాలన్నారు.

## పింగళి డిగ్రీ పీజీ కళాశాలలో ఘనంగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు







**వడ్డేపల్లి జై భీమ్ న్యూస్:-**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, హనుమకొండలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించి నూతన సంవత్సర కేక్ కట్ చేసి ఈ నూతన సంవత్సరంలో కళాశాల మరింత అభివ ృద్ధి సాధించాలని అన్నారు. తదనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని కళాశాల ఎకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరరేగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీనుండి, ప్రతీ నెలలో పుట్టినరోజు కలిగిన అధ్యాపకులు కళాశాల ఆవరణలో 5 మొక్కలు నాటడం నిజంగా అభినందించ దగినదని అన్నారు. కళాశాల ఆవరణలో తమ పుట్టిన రోజును పుస్కరించుకొని కళాశాల హిస్టరీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె.శ్రీనివాస్,కళాశాల సంస్క ృతం అధ్యాపకురాలు కె. రాజేశ్వరి, ప్రిన్సిపాల్, ఇతర కళాశాల అధ్యాపకులు,వివిధ విభాగాలు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం. అరుణ ఎకో క్లబ్ కన్వీనర్ డా.శ్రీలత,కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు కవిత,డా.మమత, రామా రత్నమాల, అధ్యాపకులు పీడీ సుజాత,ఎస్.మధు,డా.పి.అరుణ,డా. సామ్యూల్ ప్రవీణ్ కుమార్, ఉదయశ్రీ, బాలరాజు,డా.రామక ృషా?రెడ్డి,డా.యుగంధర్,జ్యోతి,సువర?,రమేష్, డా.మాధవి, రాంరెడ్డి ,డా.రాజు వివిధ విభాగాల అధిపతులు, బోధన బోధనేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## అసమానతపై యుద్ధం భీమ కోరేగావ్ యుద్ధం - మహేష్ గోర్నాల్కర్



**బీదర్ జిల్లా ( కరా?టక ) జై భీమ్ న్యూస్ :**

గురువారం రోజు మధ్యాహ్నం 12:30 గంటలకు బీదర్‌లోని అంబేద్కర్ సర్కిల్‌లో 208వ భీమకోరేగావ్ విజయోత్సవ కార్యక్రమాన్ని అంబేద్కర్ అభిమానులు మరియు వివిధ దళిత మరియు ప్రగతిశీల సంస్థలు ఇంటింటికి భీమా కోరేగావ్ విజయోత్సవం నిర్వహించాయి. మాజీ జిల్లా పంచాయతీ ఉపాధ్యక్షురాలు ఉషాబాయి బనాసుదే మరియు జ్ఞానోదయ విద్యా సంస్థ అధ్యక్షుడు దశరథ్ గురు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. 1-1-1818న మహారాష్ట్రలో జరిగిన భీమకోరేగావ్ యుద్ధం అసమానతపై ఆత్మగౌరవ యుద్ధం అని ఇంటింటికి అంబేద్కర్ ప్రచారానికి కన్వీనర్ మహేష్ గోర్నాల్కర్ అన్నారు. 500 మంది ఐదు వందల మంది దళితులు 28,000 ఇరవై ఎనిమిది వేల మంది మెల్జాటి పేష్వాలను ఓడించారు. అటువంటి చారిత్రాత్మక ఆత్మగౌరవ యుద్ధం యొక్క చరిత్ర పూర్తయిందని ఆయన అన్నారు. మరియు దాని రూపశిల్పి రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి, ప్రపంచానికి పరిచయం చేశారు. ఈ సందరరేగా నందమ్మ కుండే, సొన్నమ్మ కస్తూరె, శేషికళ కాంబ్లే, ఇందుమతి సాగర్, రిటైర్డ్ పోలీసు అధికారి బసవరాజ్ మేత్రే, సిద్రామప్ప, గణతంత్ర దినోత్సవ వేడుకల కమిటీ గౌరవాధ్యక్షుడు అంబదాస గైక్వాడ్, అధ్యక్షుడు ముఖేష్ రాయ్, ప్రముఖులు చంద్రకాంత్ నిరాటే, హరపాల్ గా దోద్వాడ్, జగన్నాథ్ గద్వాడ్, జగన్నాథ్ పటేల్, భీమ్ మిరారే, సుబ్బన్న కరక్కనల్లి, శరణు పూలే, నవనాథ్ వంతె, ప్రశాంత భావికట్టి, రాజశేఖర్ హలమదగె, శివరాజ్ అమలాపూర్, నాగేష్ సాగర, ధనరాజ్ కొల్లార్, సతీష్ డైన్, ఎండీ అన్వర్ష, మహమ్మద్ ఖలీద్, జగన్నాథ్ మహేంద్ర నగర్, మారుతి చిట్టా అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## ముంబైలో భారీగా బంగారం స్వాధీనం

**ఇద్దరు విదేశీ మహిళల వద్ద 32.79 కేజీల బంగారం పట్టివేత**

ముంబై,జనవరి1(జై భీమ్ న్యూస్): నగరంలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు మహిళా ప్రయాణికుల నుంచి దాదాపు 32.79 కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.19.15 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఆఫ్రికన్ దేశాల నుంచి ఈ ఇద్దరు మహిళలు వచ్చారని చెప్పారు. వీరిద్దరు వేర్వేరుగా విదేశాల నుంచి వచ్చారన్నారు. ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో దిగిన వీరు.. తీరు అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రయాణికులను అదుపులోకి తీసుకుని.. తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. సదరు మహిళల లోదుస్తులతోపాటు లగేజీలో భారీగా బంగారం దాచినట్లు గుర్తించామని కస్టమ్స్ అధికారులు వివరించారు. వీరిద్దరిని అరెస్ట్ చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి.. విచారిస్తున్నామని కస్టమ్స్ అధికారులు చెప్పారు.

## గచ్చిబౌలిలో యువకుడు అనుమానాస్పద మృతి

**హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్):**

గచ్చిబౌలిలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. బుధవారం రాత్రి కొండాపూర్ శ్రీరాం నగర్ కాలనీ నుంచి బోటానికల్ గార్డెన్ వైపు.. పాలపిట్ట పార్క్ సమీపంలోని రహదారిపై శంకర్ (19) అనే యువకుడు నిర్జీవంగా పడి ఉన్నాడు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి.. అతడి జేబులోని సెల్ ఫోన్ ద్వారా అతని స్నేహితులకు సమాచారం ఇచ్చారు. స్నేహితులు వెంటనే పాలపిట్ట పార్క్ వద్దకు చేరుకుని శంకర్‌ను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అతడు అప్పటికే మరణించినట్లు వైద్యులు వెల్లడించారు. శంకర్ సోదరుడు పోలీసులను ఆశ్రయించాడు. అతడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శంకర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పాలపిట్ట పార్క్ సమీపంలో సీసీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. అతడి మృతి గల కారణాలను పోలీసులు అన్వేషిస్తున్నారు. మృతుడు శంకర్.. నగరంలోని ఒక ప్రైవేట్ కాలేజీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో అపశ్రుతి

**స్విస్ హోటల్‌లో పేలుడుకు 40మంది మృతి**

**న్యూఢిల్లీ,జనవరి1(జై భీమ్ న్యూస్):**

నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు-జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.

## ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

**భారీగా సాగిన మద్యం అమ్మకాలు**

**డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం**

హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్): రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా, రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్త మద్యం పాలసీ ద్వారా నవంబర్‌లో దుకాణాలను కేటాయించగా.. డిసెంబరు ఒకటో తేదీ నుంచి కొత్త వ్యాపారులు విక్రయాలు ప్రారంభించారు. వారికి డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం, తర్వాత క్రిస్మస్, ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు కలిసి వచ్చాయి. డిసెంబరు తొలి రెండు వారాల్లో పెళ్లిళ్లు, పర్యాటక ప్రాంతాల్లో ఈవెంట్లతోనూ మద్యం అమ్మకాలు పెరిగాయి. డిసెంబరు 30న ఒక్క రోజే రూ.375 కోట్ల విక్రయాలు నమోదవగా.. 31న సాయంత్రానికే అమ్మకాలు రూ.350 కోట్లు దాటేశాయి. అర్ధరాత్రి 12గంటల వరకు మద్యం దుకాణాలు, ఒంటి గంట వరకు బార్లు తెరిచి ఉంచేందుకు ఎక్సైజ్‌శాఖ అనుమతి ఇవ్వడంతో అమ్మకాలు మరింత భారీగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్త వ్యాపారులకు తొలినెలలోనే మంచి ఆదాయం రావడంతో ఆనందం వ్యక్తమవుతోంది.

## మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే వీళ్లిద్దరినీ రాళ్లతో కొట్టి చంపుతారు: సీఎం రేవంత్ రెడ్డి

**రాజకీయ ప్రయోజనాల కోసమే కేసీఆర్ జలవివాదాన్ని రెచ్చగొడుతున్నారన్న రేవంత్**

**గత ప్రభుత్వం తెలంగాణకు 34 శాతం వాటాకే అంగీకరించి అన్యాయం చేసిందని ఆరోపణ**

**కేసీఆర్, హరీశ్‌ల సంతకాలు తెలంగాణ పాలిట మరణ శాసనం అన్న రేవంత్**

**‘నీళ్లు-నిజాలు’ పేరుతో ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతలకు అవగాహన కార్యక్రమం**

**జలవివాదాల అంశంపై కాంగ్రెస్ ముఖ్య నేతలతో సీఎం ఉన్నత స్థాయి సమావేశం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ నీటి హక్కుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు జల వివాదాలను మళ్లీ తెరపైకి తెచ్చి, రెండు రాష్ట్రాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. గురువారం ప్రజాభవన్‌లో ప్రభుత్వం నిర్వహించిన ‘నీళ్లు-నిజాలు’ కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందరరేగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ప్రధాన పునాది అయిన ‘నీళ్లు, నిధులు, నియామకాలు’ అనే నినాదాన్ని కేసీఆర్ తన పదేళ్ల పాలనలో పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ముఖ్యంగా క ృషా? జలాల పంపిణీ విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర?యం తెలంగాణకు ‘మరణశాసనం’ రాసిందని ఆవేదన వ్యక్తం చేశారు. “ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల క ృషా? జలాల్లో, కేవలం 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు చాలంటూ కేసీఆర్ సంతకం చేశారు. దీనివల్ల ఏపీకి 512 టీఎంసీలు దక్కాయి. ఇది తెలంగాణ రైతుల ప్రయోజనాలను దెబ్బతీయడమే. వాస్తవానికి నదీ పరివాహక ప్రాంతం ప్రకారం తెలంగాణకు 71 శాతం వాటా దక్కాలి. కానీ కేసీఆర్ కేవలం 34 శాతానికి అంగీకరించి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు” అని రేవంత్ రెడ్డి గణాంకాలతో వివరించారు. “ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు పెట్టిన సంతకాలే తెలంగాణ పాలిట మరణ శాసనంగా మారాయి” అని రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. జూరాల ప్రాజెక్టు విషయంలో వీళ్లిద్దరినీ ఉరి తీసినా తప్పులేదు... ఇలాంటి వాళ్లను మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే రాళ్లతో కొట్టి చంపుతారని వ్యాఖ్యానించారు. వరుసగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పాలవడంతో ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. పార్టీపై పట్టు నిలుపుకోవడం కోసం, ప్రజల ద ృష్టిని మళ్లించడం కోసమే కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి నీళ్ల పంచాయితీ మొదలుపెట్టారని ఆరోపించారు. ఇందుకోసం ఓ అబద్ధాల ప్రచార బ ృందాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ‘క ృషా?, గోదావరి జలాల కేటాయింపులు-వినియోగం’ అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఆయన కీలక వివరాలు వెల్లడించారు. “గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 27,000 కోట్లు ఖర్చు చేసింది. కానీ ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయింది. కనీస చట్టబద్ధమైన అనుమతులు కూడా లేకుండా పనులు ప్రారంభించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు” అని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గత పదేళ్లలో నీటిపారుదల రంగంపై బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 1.83 లక్షల కోట్లు ఖర్చు చేసినా, ఆశించిన స్థాయిలో కొత్త ఆయకట్టును స ృష్టించలేకపోయిందని, పైగా ప్రాజెక్టుల కోసం రూ. 96,000 కోట్ల అప్పులు చేసి రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం మోపిందని ఆయన ఆరోపించారు. జనవరి 2న అసెంబ్లీ సమావేశాలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, నీటిపారుదల రంగంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. “కృషా?, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దాం. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి” అని సవాల్ విసిరారు. తెలంగాణ హక్కుల కోసం ట్రిబ్యునళ్ల వద్ద, చట్టపరంగా తమ ప్రభుత్వం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ముగిసిన ఇంటర్ కాలేజ్ గేట్ టోర్నమెంట్స్





**ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్టర్ ఆచార్య వీ రామచంద్రం**
**విశిష్ట అతిథిగా హాజరైన స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ఆచార్య వై వెంకయ్య**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజ్ గేట్ క్రికెట్ టోర్నమెంట్ మెన్ వరంగల్ జోన్ 2025 - 2026 ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ అయినటువంటి ప్రొఫెసర్ వి రామచంద్రం పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమంలో విశిష్ట అతిథి గా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై వెంకయ్య పాల్గొన్నారు, సభాధ్యక్షులుగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ అయినటువంటి ప్రొఫెసర్ ఎస్ జ్యోతి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం గురించి ముఖ్యఅతిథి అయినటువంటి రిజిస్ట్రార్ వి రామచంద్రం మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యం మానసిక వికాసం క్రమశిక్షణ ఏకాగ్రత జట్టు స్ఫూర్తిని పెంచుతాయి ఒత్తిడిని తగ్గిస్తాయి గెలుపు ఓటములు నేర్పుతాయి కెరియర్ అవకాశాలను కల్పిస్తాయి యువతలో మంచి అలవాట్లు పెంపొందించి దేశ అభివృద్ధికి దొహదపడతాయి అందుకే విద్యతో పాటు క్రీడలు చాలా ముఖ్యమని తెలిపారు అలాగే విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్లో వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ విజేతగా నిలిచింది, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాకతీయ యూనివర్సిటీ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ సోమన్న నాయక్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ కుమారస్వామి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ట్రెజరర్ ఎస్ కిరణ్ కుమార్ గౌడ్ మాజీ వరంగల్ జిల్లా క్రికెటర్ అసోసియేషన్ కార్యదర్శి అయినటువంటి ఉదయభాను రావు వాగ్దేవి డిగ్రీ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి హరిందర్ రెడ్డి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ పి భాస్కర్ యూనివర్సిటీ ఆప్షన్స్ కళాశాల పిడి డాక్టర్ ఏటిబిటి ప్రసాద్ ఎల్బీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రాజు వాగ్దేవి డిగ్రీ బిజీ కళాశాల పీడీలు మధు కిషన్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లెక్చరర్ ఎం అన్వేష్ ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ మట్టెడ కుమారస్వామి ఎండి అఫ్జల్ ఎండి అస్లాం ఎర్ర సుమన్ వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

# బ్యాట్మెంటన్ పురుషుల జట్టు ఎంపిక

**జట్టు వివరాలను వెల్లడించిన కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ఆచార్య వై వెంకయ్య**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్ :-**

కొనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ వారిచే నిర్వహించబడుతున్న 2025-2026 సంవత్సరానికి సంబంధించిన సౌత్ జోన్ అంతర్-విశ్వవిద్యాలయ టోర్నమెంట్లో పాల్గొనడానికి కాకతీయ విశ్వవిద్యాలయం బ్యాడ్మింటన్ (పురుషుల) జట్టుకు ప్రాతినిధ్యం వహించే విద్యార్థుల వివరాలను కాకతీయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ఆచార్య వై వెంకయ్య వెల్లడించారు. ఈ టోర్నమెంట్ 03.01.2026 నుండి 06.01.2026 వరకు జరుగుతుంది. క్ర.సం.విద్యార్థి పేరు చదువుతున్న కళాశాల పేరు 1)జి. మోహన్‌దాస్ వాగ్దేవి డిగ్రీ & పీజీ కళాశాల, హనుమకొండ 2)వి. శివ రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సంపేట 3)బి. వెంకటేష్ కేఐటీఎస్, వరంగల్ 4)కె. విశాల్ ఆదిత్య యూసీపీఈ, కేయూ, వరంగల్ 5)కె. తులసీనాథ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏటూరునాగారం 6)కె. శ్రీథిన్ కేఐటీఎస్, వరంగల్ 7)జె. అనిరుధ్ కేఐటీఎస్, వరంగల్ శ్రీ ఎ. నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, బొల్లికుంట, వరంగల్ కోచ్ కమ్ మేనేజర్‌గా బ్యాడ్మింటన్ (పురుషుల) జట్టుతో పాటు వెళ్తారని కార్యదర్శి తెలిపారు.



# కేటీఆర్ సేన ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందరరేగా దుప్పట్ల పంపిణీ



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజకవర్గం, అయినవోలు మల్లికార్జున స్వామి దేవస్థానం పరిధిలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు నూతన సంవత్సరం సందరరేగా కేటీఆర్ సేన ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి ఏటా నూతన సంవత్సరం సందరరేగా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశంతో, కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మింట్ రెడ్డి అశోక్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ ఏడాది కూడా అయినవోలు మల్లికార్జున స్వామి ప్రాంగణంలో, అయినవోలు గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన గడ్డం రఘువంశీ గౌడ్ సహకారంతో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందరరేగా మైనాల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ యువత డిసెంబర్ 31 వేడుకలను దూరంగా ఉంచి, డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, అనవసర దావతులను మానుకొని, సమాజానికి దాతలుగా మారాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన వర్ధన్నపేట ఇన్‌చార్జ్ చిర్రా సుమన్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు తరుణ్, ప్రముఖ వ్యాపారవేత్త మైనాల సురేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల కుమార్, కాటాబోయిన అశోక్,తీగల లక్ష్మణ్,మాజీ ఉపసర్పంచ్ అడ్డగూడి సతీష్, వార్డు మెంబర్లు ప్రవీణ్, జాన్సన్, దుపెల్లి రాజు, చింత అశోక్, కొత్తూరి రాజు,బాబు,విషువర్ధన్, కొమురయ్య, చిరంజీవి, రవి, శివకృష?, చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాగరాజును కలిసిన జిల్లా సేవల అధ్యక్షులు మోహన్ గౌడ్, సర్పంచ్ శివశంకర్ రెడ్డి



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

నూతన సంవత్సరం సందరాన్నీ పురస్కరించుకొని, హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్,నర్సింహులగూడెం సర్పంచ్ శివశంకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా శాలువాతో సన్మానించి, బుక్స్, పెన్స్ అందజేసి, నూతన సంవత్సర -2026 శుభాకాంక్షలు తెలియజేశారు. వర్ధన్నపేట ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఈ నూతన సంవత్సరం మరింత వెలుగులు నింపి, సేవా పథంలో కొత్త శిఖరాలను అధిరోహించే శక్తి ఇవ్వాలని మనసూర్తిగా కోరుకుంటున్నామన్నారు. వారి వెంట పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# గోదావ్రతం "సకల" శుభదాయకం





**రెడ్డి కాలనీ జై భీమ్ న్యూస్**

పవిత్ర ధనుర్మాసంలో గోదాదేవి 30 రోజులు తిరుప్పావై వ్రతాన్ని తాను ఆచరించడమే కాకుండా తర్వాత తరాల వారు కూడా ఆచరించేలాగా ఈ వ్రతాన్ని ఒక గ్రంథముగా ఆచరించినదని ప్రముఖ పండితులు సముద్రాల శఠగోపాచార్య పేర్కొన్నారు.గురువారం రెడ్డి కాలనీలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన ఆచార్య దివ్య ప్రబంధ ప్రాజెక్టు పక్షాన జరుగుతున్న హరావాలి ప్రవచన కార్యక్రమంలో సముద్రాల శఠగోపాచార్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు సందేశాన్ని అందించారు.శ్రీ అభయాంజనేయ దేవాలయ నిర్వహణ కమిటీ కార్యదర్శి బత్తిని వెంకటయ్య నిర్వహణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గోదాదేవి తమిళంలో పాడిన పాటలను ముక్తకంఠంతో ఆలపించారు. దేవాలయ ప్రధాన అర్చకులు కొండపాక శ్రీనివాసాచార్యులు సముద్రాల శేషాచార్యులు ఆంజనేయ స్వామికి పంచమృతాలతో అభిషేకాన్ని నిర్వహించారు 11 సార్లు మాన్యుసూక్త పారాయణాన్ని చేశారు. ఈ ధనుర్మహోత్సవ కార్యక్రమం జనవరి 14న జరగబోయే గోదారంగం నాగుల కళ్యాణోత్సవంలో పరిసమాప్తం అవుతుందని కార్యదర్శి బాత్తిని వెంకటయ్య తెలిపారు.

# దాదాపూర్‌లో అమర జవాన్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

వికారాబాద్ జిల్లా దోమ మండలం దాదాపూర్ గ్రామానికి చెందిన జవాన్ తోకని శ్రీనివాస్ 2 సంవత్సరాల 6 నెలల క్రితం ఆర్మీ ఉద్యగం పొందాడు. పంజాబ్ లో విధులు నిర్వహించేందుకు వెళ్తుండగా స్పృహ కోల్పోయి పడిపోయాడు, దగ్గరలో ఉన్న ఆర్మీ హాస్పిటల్ లో చేర్చారు. 2 రోజులు చికిత్స పొందుతూ ఇటీవలే కన్నుమూశాడు. అయితే తోటి ఉద్యోగస్తులు ఉమ్మడి మహబూబ్ నగర్ రంగారెడ్డి జిల్లా కి చెందిన ప్రవీణ్ గౌడ్ ఆర్మీ, మోహన్ ఆర్మీ, రాకేష్ ఆర్మీ, కిషన్ ఆర్మీ కలిసి గురువారం రోజు శ్రీనివాస్ గురుంబాన్ని పరామర్శించి, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి వారి వంతుగా ఆర్థిక సహాయం చేశారు. సర్పంచ్ %డ% గ్రామస్తుల సమక్షంలో ఊరిలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తోకని శ్రీనివాస్ ఆర్మీ కుటుంబీకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూకు భలే గిరాకీ

**భారీగా పెరిగిన ప్రసాదం అమ్మకాలు**

**తిరుమల,జనవరి1(జై భీమ్ న్యూస్):**

గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు తితిదే తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది. ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు తితిదే తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది. శ్రీవారి పోటులో 700 మంది సిబ్బంది రెండు షిఫ్టుల్లో శ్రమిస్తూ నియమ, నిష్టలతో ప్రసాదాలను తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో లడ్డూ నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తితిదే పేర్కొంది.

# నెలరోజుల పాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**యాదాద్రి భువనగిరి,జనవరి1(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు- 2026 కొనసాగుతాయని రోడ్డు రవాణా శాక మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. యాదగిరి గుట్టలో నేటి నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రతి పౌరుడు రోడ్డు భద్రత మాసోత్సవ అవగాహన సదస్సులో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ సమన్వయంతో ప్రతి విద్యార్థి దగ్గర, వారి తల్లిదండ్రుల నుండి రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తామనే హామీ పత్రం తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పాఠశాల రోడ్ సేఫ్టీ క్లబ్‌లో చేరాలని సూచించారు. భవిష్యత్ అంతా రోడ్ సేఫ్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ ప్రయత్నం జరుగుతుందని వివరించారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ అధికారులు విడుదల చేసిన నివేదికల్లో అనేక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ పక్షాన తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.



## న్యూయార్క్ సిటీ మేయర్‌గా మామ్‌దానీ ప్రమాణం

**ఖురాన్ చేతపట్టి ప్రమాణం చేసిన జోహ్రాన్**

**న్యూయార్క్,జనవరి1(జై భీమ్ న్యూస్):**

అమెరికాలోని న్యూయార్క్ సిటీ మేయర్‌గా జోహ్రాన్ మామ్‌దానీ బుధవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. చరిత్రాత్మకమైన మన్‌హట్టన్ సబ్‌వే స్టేషన్ వద్ద ప్రమాణ స్వీకారం చేశారు. ఖురాన్ గ్రంథంపై చేయి వేసి ఆయన ప్రమాణం చేశారు. మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేపట్టడాన్ని గౌరవంగా, జీవితకాల అవకాశంగా భావిస్తున్నట్లు మామ్‌దానీ తెలిపారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటా జేమ్స్ ప్రమాణం చేయించారు. న్యూయార్క్ సిటీకి తొలి ముస్లిం మేయర్‌గా మామ్‌దానీ నిలిచారు. ఓల్డ్ సిటీ హాల్ సబ్‌వే స్టేషన్ వద్ద ప్రమాణస్వీకార కార్యక్రమం జరగడం గమనార్హం. భారతీయ మూలాలు ఉన్న మామ్‌దానీ ఆఫ్రికాలో జన్మించారు. న్యూయార్క్ సిటీకి మేయర్‌గా అతిపిన్న వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశారు. మామ్‌దానీ వయసు 34 ఏళ్లు. ఫ్రీ చైల్డ్‌కేర్, ఫ్రీ బస్సులు లాంటి ఎన్నికల హామీలు చేశారాయన. ఉగాండా రాజధాని కంపాలాలో మామ్‌దానీ జన్మించారు. ఫిల్మ్‌మేకర్ మీరా నాయర్, మహమూబ్ మామ్‌దానీ దంపతులకు ఆయన పుట్టారు. జోహ్రాన్ ఏడేళ్ల వయసు ఉన్నప్పుడు కుటుంబం న్యూయార్క్‌కు వలస వెళ్లింది. 2018లో అమెరికా పౌరుడిగా ఆయనకు గుర్తింపు వచ్చింది. డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థుల తరపున రాజకీయ ప్రచారం నిర్వహించారు. జోహ్రాన్ భార్య రమా దువానీ.


## అపార్ట్‌మెంటులో అగ్నిప్రమాదం

**జర్మనీలో తెలంగాణ విద్యార్థి మృతి**

**జనగామ,జనవరి1(జై భీమ్ న్యూస్):**

ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లిన తెలుగు విద్యార్థులు అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఇటీవలే అనేకం చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం అమెరికాలో తెలంగాణకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ ఘటన మరవకముందే తాజాగా మరో స్టూడెంట్ మృతి చెందారు. కొత్త ఏడాది రోజున జర్మనీ లో ఓ తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థి తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన తోకల హృతిక్ రెడ్డిగా గుర్తించారు. అతను ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లినట్లు తెలిసింది. హృతిక్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో.. ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందాడు. హృతిక్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## శ్రీశైలంలో న్యూ ఇయర్ రద్దీ



**శ్రీశైలం,జనవరి1(జై భీమ్ న్యూస్) :**

శ్రీశైలంమల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. గురువారం వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆర్జిత సేవలు, అభిషేకాలు నిలిపివేశారు. భక్తులకు అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది.

## బంగలాలో హిందువులపై ఆగని దాడులు

**మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మరో వ్యక్తి**

**ఢాకా,జనవరి1(జై భీమ్ న్యూస్) :**

బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు ఆగటం లేదు. కొంతమంది మతోన్మాదులు టార్గెట్ చేసి మరీ హిందువులపై దాడులు చేసి చంపేస్తున్నారు. నెలలో నలుగురు హిందువులపై దాడులు జరగటం అక్కడి హిందువులను తీవ్రంగా భయపెడుతోంది. డిసెంబర్ 16వ తేదీన ఓ బట్టల ఫ్యాక్టరీలో పని చేస్తున్న దీపు చంద్రదాస్ అనే యువకుడు మతోన్మాదుల దాడికి గురయ్యాడు. అతడితో పాటు పని చేస్తున్న వారే దారుణానికి ఒడిగట్టారు. కొట్టి చంపేసి, చెట్టుకు వేలాడదీసి కాల్చేశారు. దైవ దూషణకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఈ ఘోరం చేశారు. ఈ సంఘటన జరిగిన వారం రోజులకే రాజ్‌భరీలోని హోసయ్‌దంగ గ్రామానికి చెందిన 29 ఏళ్ల అమ్రిత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే యువకుడిని మతోన్మాదులు దారుణంగా కొట్టి చంపేశారు. దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఈ ఘోరానికి ఒడిగట్టారు. 29వ తేదీన సైల్‌హెట్ సదర్ కాదిర్‌పురకు చెందిన భజేంద్ర బిశ్వాస్ అనే 40 ఏళ్ల వ్యక్తి తనతో పాటు పని చేసే యువకుడి చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. ఆ యువకుడు భజేంద్రను తుపాకితో కాల్చి చంపేశాడు. పొరపాటున తుపాకీ పేలటంతో ఈ దారుణం జరిగిందని పోలీసులకు చెప్పాడు. మూడు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో సంఘటన జరిగింది. డిసెంబర్ 31వ తేదీన ఖోకన్ దాస్ అనే హిందూ వ్యక్తి మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. ఆస్పత్రి బెడ్‌పై ప్రాణాలతో పోరాడుతూ ఉన్నాడు. షరియాత్పూర్ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. నిన్న రాత్రి ఖోకన్ దాస్ ఇంటికి వెళుతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ఓ గ్యాంగ్ అతడిపై కత్తులతో దాడి చేసింది. విచక్షణా రహితంగా పొడిచేసింది. తర్వాత అతడిపై గ్యాంగ్ సభ్యులు కిరోసిన్ పోసి నిప్పంటించారు. అక్కడినుంచి పారిపోయారు. స్థానికులు అతడ్ని గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## రెండేళ్లు గడిచినా హామీల అమలుపై నిర్లక్ష్యం

**హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్):**

క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని కెటిఆర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు. జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి 'ఇది నా జెండా'అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు ? 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు. 2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు-ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## భారత్ సార్వభౌమాదికారాన్ని తక్కువు చేసే యత్నం

హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్): భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు తమ దేశం మధ్యవర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొనడాన్ని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. చైనా చేసిన ఆ వ్యాఖ్యలపై తన సోషల్ మీడియా పోస్టులో స్పందించారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చైనా చెప్పడం అవమానకరమని, ఆ వ్యాఖ్యలకు కేంద్ర సర్కారు గట్టి బదులు ఇవ్వాలని అన్నారు. భారతీయ హుందాతనాన్ని, సార్వభౌమత్వాన్ని చైనా తక్కువ చేసి మాట్లాడడం సరికాదు అన్నారు. ఆపరేషన్ సింధూర్ వేళ ఇండోపాక్ మధ్య తీవ్ర సంక్షోభం నెలకొన్నదని, వాణిజ్య బెదిరింపులతో శాంతి నెలకొల్పినట్లు ట్రంప్ చెప్పారని, ఇప్పుడు చైనా మంత్రి కూడా ఇలాంటి ప్రకటన చేయడం భారత్‌ను కించపరచడమే అవుతుందని ఓవైసీ అన్నారు. చైనా వ్యాఖ్యలను భారత్ బలమైన రీతిలో వ్యతిరేకించాలన్నారు. భారత్, పాకిస్థాన్ దేశాలను ఒకే స్థాయిలో పెట్టి, దక్షిణాసియాలో మేటి దేశంగా మార్కులు కొట్టేసేందుకు చైనా ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. చైనా పర్యటనకు వెళ్లిన సమయంలో ప్రధాని మోదీ ఈ విషయాన్నే అంగీకరించారా అని నిలదీశారు.

## కూటమి ప్రభుత్వంపై కెసిఆర్ అక్కసు

**చంద్రబాబును అంతా అభినందిస్తే తట్టుకోలేరా**
**కెసిఆర్, జగన్‌ల తీరుపై మండిపడ్డ మంత్రి ఆనం**

**నెల్లూరు,జనవరి1(జై భీమ్ న్యూస్):**

కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని... ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధేసిందన్నారు. చంద్రబాబు స్టేట్స్‌మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుందని.. కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుంటే ఎంత? అంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. అలాగే దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నామని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని.. ప్రభుత్వంలో తానూ భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని... చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఒడి ద్వారా రూ.10,090 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకి రూ.వెయ్యి కోట్లకి పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు.అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే దీపం పథకం - 2 ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామని.. ఇందుకోసం ప్రభుత్వం రూ.2684 కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసా ఫించన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేసిందన్నారు. అన్నా క్యాంటీన్లని గత ప్రభుత్వం రద్దు చేసిందని.. పేద, నిరుపేదలకి ఆహారం లేకుండా చేశారన్నీ÷ర్ అయ్యారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల మందికి భోజనాలు అందాయని.. త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు.

## రూ.5కే మినరల్ వాటర్ బాటిల్

**కొత్త సంవత్సర వేళ మహిళా సర్పంచ్ కానుక**
**ఇచ్చిన హామీని నెరవేర్చే యత్నం**

**రాజన్నసిరిసిల్ల,జనవరి1(జై భీమ్ న్యూస్):**

పంచాయితీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఓ మహిళా సర్పంచ్ నెరవేర్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో ప్రతి ఇంటికి రూ.5 కే మినరల్ వాటర్ అందించేందుకు సర్పంచ్ ఆత్మకూరు జ్యోతి శ్రీకారం చుట్టారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తాను గెలిస్తే ప్రతి ఇంటికి మినరల్ వాటర్ ను రూ.5 కే అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు నూతన సంవత్సర పురస్కరించుకొని గురువారం రూ.5 లకే మినరల్ వాటర్ సరఫరాను గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు. గ్రామంలోని ప్రైవేట్ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకుడితో మాట్లాడి రూ.5 కే మినరల్ వాటర్ బబుల్ అందించేందుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. మినరల్ వాటర్ బాబుల్ కి రూ.10 కి అందిస్తుండగా, ఇందులో సర్పంచ్ జ్యోతి రూ.5 లను నిర్వాహకుడికి చెల్లిస్తారు . తన పదవి ముగిసేవరకు రూ.5 కే మినరల్ వాటర్ అందిస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇప్పటికే గ్రామంలో ఎవరైనా మృతి చెందిన అంత్యక్రియలకు రూ. 5వేలు అందిస్తుండగా, నూతన సంవత్సరం వేల రూమ్ 5 కే ప్రతి ఇంటికి మినరల్ వాటర్ సరఫరా ప్రారంభించడంతో గ్రామంలో సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గణపురం శ్రీనివాస్ ,మేడుదుల ఎల్లవ్వ, పలుమారి లింగవ్వ , గణపురం తేజ , మందాటి తిరుపతి , సౌండవేని లచ్చయ్య , ఆత్మకూరు ముత్తయ్య , ఆత్మకూరు కరుణాకర్ , ఆత్మకూరు శ్రీనివాస్ , జీల చిన్న ఎల్లయ్య, మహిళలు ఉన్నారు.

# పలువురు పోలీస్ సిబ్బంది పదవీవిరమణ

### ఉద్యోగులను సత్కరించి అభినందించిన కమిషనర్



**హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్) :**

గచ్చిబౌలి లోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో గురువారం జరిగిన పదవీ విరమణ చేసిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ యం. రమేష్, జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్,పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేసిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేశారు. పదవీ విరమణ చేసిన వారిలో.. శంషాబాద్ జోన్ ఏడీసీపీ కె. పూర్ణ చందర్, మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ కె సత్యా కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏఆర్ఎస్ఐ జి. వెంకటేశ్వర్లు ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ వేడుకలా మార్చారు. రెటైర్ అయిన సిబ్బంది డిపార్ట్మెంట్ తో తమ అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో సుధీర్ఘకాలంగా అంకిత భావంతో పనిచేసి పదవీ విరమణ చేస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. జీవితంలో ముఖ్యంగా ప్రతి మనిషి కృతజ్ఞతా భావం కలిగి ఉండాలన్నారు. పోలీసులు విధుల్లో తీరిక లేకుండా ఉన్నప్పటికీ, కుటుంబ బాధ్యతలను నిర్వర్తించే మహిళలను అభినందిస్తూ సీపీ భావోద్వేగానికి లోనయ్యారు. సమాజంలో ఆన్లైన్ బెట్టింగ్ పెద్ద వ్యసనంగా తయారయ్యిందన్నారు. బెట్టింగ్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కొత్తగా వచ్చిన బిఎన్ఎస్ఎస్ చట్టలపై పోలీస్ సిబ్బంది అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు బదిలీ లు జరిగినప్పుడు వారు కో-ఆపరేటివ్ సొసైటీలో జమ చేసుకున్న డబ్బు తీసుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. త్వరలోనే సంబంధిత ఇతర కమిషనరేట్ కో-ఆపరేటివ్ సొసైటీలతో అవగాహనా ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుని సమస్య పరిష్కరిస్తామన్నారు. అనంతరం జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్, ఐపిఎస్ మాట్లాడుతూ... మన నడవడిక ను బట్టే మన పిల్లలు అనుసరిస్తారన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ.. తమ అనుభవాన్ని సమాజ సేవకు వినియోగించాలని సూచించారు. రిటైర్ మెంట్ డబ్బును భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి ఖర్చు చేయాలన్నారు. రిటైర్మెంట్ అనేది కేవలం ఉద్యోగానికే, కానీ పదవీ విరమణ చేసిన వారు సైతం పోలీస్ డెపార్ట్ మెంట్ కు అనుబంధంగా పని చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డీసీపీ బి. రాజేశ్, ఎస్ బీ డిసిపి వైవీఎస్ సుధీంద్ర, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, అడ్మిన్ ఏడీసీపీ ఎండీ ఎఫ్. రెహ్మాన్, సీఏఆర్ హెడ్క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, ఎస్బీ ఏసీపీ ప్రకాష్, సీటీసీ ఏసీపీ గంగారాం, సీఏఓ (అడ్మిన్) గీత, సీఏఓ (అకౌంట్స్) వెంకట్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా గోధుమపిండి పంపిణీ

### ప్రారంభించిన పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు

**విజయవాడ,జనవరి1(జై భీమ్ న్యూస్) :**

రేషన్ దుకాణాల ద్వారా గురువారం నుంచి ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోధుమపిండి పంపిణీని ప్రారంభించింది. ఈ మేరకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీ రావు, కలెక్టర్ కలెక్టర్ లక్ష్మీశా, జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు ఢిల్లీ రావు. నేటి నుంచి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అదనంగా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామని తెలిపారు. బియ్యం, పంచదారతో పాటు, గోధుమపిండి, జొన్నలు కూడా ఇస్తున్నామని వెల్లడించారు. ఇటీవల సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించినప్పుడు ప్రజలకు నాణ్యమైన గోధుంపిండి తక్కువ ధరకు ఇవ్వాలని సూచించారని ప్రస్తావించారు. తమ ఉన్నతాధికారులు ఎఫ్‌సీఐతో కో ఆర్డినేట్ చేసుకుని 1850 టన్నుల గోధుమపిండి ప్రతి నెలా వచ్చేలా మాట్లాడారని తెలిపారు. మంచి ప్యాకింగ్‌తో చక్కీ గోధుమపిండిని ప్రజలకు కిలో రూ. 20లకే అందజేస్తున్నామని వెల్లడించారు. ప్రతి శాంపిల్‌ను తమ క్వాలిటీ వింగ్ పరిశీలించిన తర్వాతే ప్యాకింగ్ చేయించారని చెప్పుకొచ్చారు. 17లక్షల కార్డు హోల్డర్స్‌కు ఇచ్చేందుకు ఇప్పుడు స్టాకు ఉందని తెలిపారు. జిల్లా కేంద్రాలతో పాటు, ఆ తర్వాత ఇతర ప్రాంతాల్లో కూడా ఈ గోధుమపండి అందజేస్తామని వివరించారు. ఇప్పుడు ఆరు జిల్లాల్లో అమలు చేస్తున్నామని, వచ్చే నెల మరో రెండు జిల్లాల్లో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఢిల్లీ రావు సూచించారు.రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఈరోజు నుంచి చక్కీ గోధుమపిండి పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. పిల్లలు, వృద్ధులకు మంచి న్యూట్రిషన్ ఫుడ్‌గా ఇది బాగా ఉపయోగపడుతుందని వెల్లడించారు. హెల్తీ గోధుమపిండితో ఆరోగ్యం కూడా బాగుంటుందని కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

### అమరజీవి జలధారలు' కార్యక్రమంతో నీటి సంరక్షణ

### గిరిజన గ్రామాల అభివృద్ధికి 'అడవి తల్లి బాట'

### డిప్యూటి సిఎం కార్యాలయం ప్రకటన విడుదల



**అమరావతి,జనవరి1(జై భీమ్ న్యూస్) :**

గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఎపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ ? వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్‌కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

# ప్రజల సహకారంతోనే అవినీతి నిర్మూలన

### జ్వాలా స్వచ్ఛంద సంస్థ వినూత్న కార్యక్రమం

**హన్మకొండ,జనవరి1(జై భీమ్ న్యూస్):**

నూతన సంవత్సర వేడుకలను హనుమకొండ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఒకరికొకరూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం అవినీతి నిర్మూలన కోసం జ్వాలా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగిన వినూత్న కార్యక్రమంలో అధికారులు పాలుపంచుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వాధికారులతో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. హన్మకొండ కలెక్టరేట్‌లో అవినీతికి వ్యతిరేకంగా ప్రభుత్వాధికారుల సంతకాలు సేకరించారు. అవినీతికి వ్యతిరేకంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీశ్ తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహశబరీశ్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం సరిపడా వేతనం ఇస్తోందని తెలిపారు. అధికారులు మంచి జీతంతో జీవితం గడపాలని సూచించారు. అవినీతిని ప్రోత్సహించొద్దని కలెక్టర్ స్నేహ శబరీశ్ కోరారు. దేశాభివృద్ధికి ప్రథమ శత్రువు ప్రభుత్వాధికారుల అవినీతినేనని జ్వాలా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ప్రశాంత్ తెలిపారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అవినీతి పెరుగుతునే ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలు, అధికారులు, ప్రభుత్వం అవినీతి అంతం కోసం కలిసిరావాలని ప్రశాంత్ పిలుపునిచ్చారు.

# నంద్యాల జిల్లాలో దారుణ ఘటన

### ముగ్గురు బిడ్డలను కడతేర్చి తండ్రి ఆత్మహత్య



**నంద్యాల,జనవరి1(జై భీమ్ న్యూస్):**

కడుపున పుట్టిన పిల్లలను తల్లిదండ్రులు ఎంతో అపురూపంగా చూసుకుంటారు. అలాంటిది ఓ తండ్రి మాత్రం పిల్లల విషయంలో ఎంతో కర్కశంగా ప్రవర్తించాడు. తన రెక్కల కింద దాచుకోవాల్సిన చిన్నారులను తనే పొట్టనబెట్టుకున్నాడు. ఆపై అతడూ దారుణానికి పాల్పడ్డాడు. నంద్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. నంద్యాల జిల్లా తొడుములదిన్నెలో దారుణం జరిగింది. కన్నబిడ్డలను అతి కిరాతకంగా చంపేశాడో తండ్రి. తన ముగ్గురు పిల్లలను కడతేర్చిన తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చనిపోయిన ముగ్గురు చిన్నారులు కావ్య(7), ధ్యానేశ్వరి(4), గగన్(2)లుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అసలు ముగ్గురు చిన్నారులను తండ్రి ఎందుకు చంపేశాడు? ఇందుకు గల కారణాలు ఏంటి? కుటుంబ కలహాలు ఏమన్నా ఉన్నాయా? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# ఎపిలో రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు

### రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం విక్రయం

**అమరావతి,జనవరి1(జై భీమ్ న్యూస్) :**

న్యూఇయర్ వేడుకల సందర్భంగా మందుబాబులు అరుదైన రికార్డు సృష్టించారు. డిసెంబర్ 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. బుధవారం ఒక్కరోజులో రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం అమ్మకాలు జరిగాయని చెప్పుకొచ్చారు. ఈ విక్రయాల్లో 2,20,719 కేసుల మద్యం, 95,026 కేసుల బీరు విక్రయించినట్లు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే రూ.60 కోట్లమేర ఎక్కువగా మద్యం తాగారు లిక్కర్ ప్రియులు. గత సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రూ.112 కోట్ల విలువ కలిగిన మద్యం మాత్రమే విక్రయించారు. 2024 డిసెంబర్ 31లో 1,26,128 మద్యం కేసులు, 68,754 బీర్ కేసులు మాత్రమే అమ్మకమయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ 31న అమ్మకాలు గత సంవత్సరం కంటే గణనీయంగా పెరిగాయని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఈ సంవత్సరం మద్యం వినియోగం పెరుగుదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో గణనీయమైన ఆదాయం లభించిందని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. మద్యపాన ప్రియుల వినియోగం, ప్రత్యేకంగా హాలీడే సీజన్, కొత్త సంవత్సర వేడుకలు, పార్టీలు వంటి సందర్భాల్లో పెరుగుతునట్లు అంచనా వేశారు. దీని ప్రకారం రాష్ట్రంలో పబ్‌లు, బార్లు, రెస్టారెంట్లు, మార్కెట్లలో మద్యం వినియోగం సాధారణ కంటే ఎక్కువగా ఉందని తెలిపారు. జనవరి 1వ తేదీన కూడా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గత ఏడాదితో సరిపోల్చినప్పుడు ఈ ఏడాది ప్రారంభంలో కూడా మద్యం, బీరు అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని అధికారులు వివరించారు. మద్యపాన సరఫరా, మార్కెట్ డిమాండ్, వినియోగదారుల సంఖ్య, వేడుకల సీజన్ వంటి అంశాలు ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉన్నాయని తెలిపారు. ఏపీలో ఈ రకమైన రికార్డు అమ్మకాలు, ఎక్సైజ్ శాఖకు గణనీయమైన ఆదాయం అందించిందని అధికారులు పేర్కొన్నారు. కాగా, మద్యపానంపై నియంత్రణలు, వయస్సు పరిమితులు, లైసెన్సింగ్ వంటి నియమాలను కూడా ఏపీ ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తోందని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### మెదక్ ఎంపి రఘునందన్ డిమాండ్

**సిద్దిపేట,జనవరి1(జై భీమ్ న్యూస్):**



పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. గురువారం అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ఎ÷-లాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. మహాత్మాగాంధీ కలలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు. మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశిరచారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు - మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

జై భీమ్ POWER OF PEOPLE

# గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన

## ఫ్యూచర్ సిటీతో కొత్త జిల్లాకు ఛాన్స్ కసరత్తు చేస్తోన్న ప్రభుత్వం

**హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనిని బట్టి మరో కొత్త జిల్లా ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్లు సమాచారం. గ్రేటర్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మారిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని సమాచారం. హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు చోటుచేసుకోనున్నాయి. జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నారు. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని కూడా మల్కాజిగిరి జిల్లాలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలుండగా... ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్‌ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో.. అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో... జిల్లా అంతవరకు విస్తరించనుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్(హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా... అది జీహెచ్‌ఎంసీ పరిధి దాటి ఉండడంతో ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.




# కొత్త సంవత్సరం రోజే అబద్దాలతో షురూ

### హరీష్, కెటిఆర్‌పై ఎంపి చామల మండిపాటు

**హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్):**

నూతన సంవత్సరం తొలి రోజునే కేటీఆర్ గోబెల్స్ ప్రచారాన్ని మొదలు పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఓవైపు హరీష్ రావు.. మరోవైపు కేటీఆర్ కలిసి కాంగ్రెస ప్రభుత్వం, ప్రజా పాలనపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్ రావు.. కృష్ణా, గోదావరి నదీ జలాలు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని.. కేటీఆర్ వచ్చి రైతులకు యూరియా సరఫరాపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై వాస్తవాలు మాట్లాడాలని.. తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు భూస్థాపితం చేశారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని 8 సీట్లలో గెలిపించి గుండు సున్నా తెచ్చుకుందని ఎద్దేవా చేశారు ఎంపీ చామల. రైతులకు యూరియా కోసం ధర్నాలు చేశామని.. కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడి యూరియా తెప్పించామన్నారు ఎంపీ చామల. 2024-2025 సంవత్సరానికి వానాకాలం పంటకు 9.66 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి తెప్పించామన్నారు. యాసంగికి 10.41 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తీసుకువచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఈ స్థాయిలో ఎప్పుడూ యూరియా తేలేదన్నారు. 2025-2026 వానాకాలం పంటకు 9.79 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చామని.. యూరియాను తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా ఫెయిల్ కాలేదన్నారు ఎంపీ. లెక్కలు ప్రజలు తెలుసుకోలేరని కేటీఆర్ జనవరి 1వ తేదీ నుంచే అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేటీఆర్ తప్పుడు సమాచారంతో, తప్పుడు మాటలతో తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టొద్దన్నారు.

# కసాపురం ఆంజనేయుడిని దర్శించుకున్న మంత్రి కేశవ్

**అనంతపురం,జనవరి1(జై భీమ్ న్యూస్):**

అనంతపురం జిల్లా కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గురువారం ఉదయం మంత్రికి ఆలయ ఈవో విజయరాజు, వేదపండితులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి పూజ సామగ్రిని సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులు వారికి స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి వెంట తెదేపా నాయకులు, ఆలయాధికారులు ఉన్నారు.

# తిరుమలలో పెరిగిన రద్దీ

### మూడోరోజూ కొనసాగిన వైకుంఠ దర్శనాలు



**తిరుమల,జనవరి1(జై భీమ్ న్యూస్):**

తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. అలిపిరి వద్ద వాహనాలు రద్దీగా మారాయి. కొత్త సంవత్సరం కావడంతో కొండపైకి వేలాదిగా భక్తులు తరలిచ్చారు. శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30న ప్రారంభమైన వైకుంఠద్వార దర్శనాలు ప్రశాంతంగా సాగుతున్నాయి. మొదటి 3 రోజులు ఈ-డిప్ దర్శన టోకెన్లు కలిగిన భక్తులను అనుమతించారు. వారిని శిలాతోరణం, కృష్ణతేజ, ఏటీజీహెచ్ ప్రవేశ మార్గాల నుంచి టోకెన్లను స్కాన్ చేసి దర్శన క్యూలైన్లలోకి అనుమతించారు. గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం 5 గంటల వరకు 40,008 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తితిదే తెలిపింది. ఇప్పటివరకు 1,77,337 మంది వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నట్లు పేర్కొంది. ఈ-డిప్ టోకెన్లు పొందిన భక్తుల దర్శనాలు పూర్తయిన తర్వాత టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులను శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించేందుకు వీలుగా అక్టోపస్ భవనం పాయింట్ నుంచి సర్వదర్శనం క్యూలైన్‌లోకి అనుమతిస్తున్నారు.

# అర్ధరాత్రి నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు

**హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్):**

న్యూఇయర్ వేడుకలు నగరంలో అంబరాన్నాంటాయి. చిన్నా ,పెద్ద అనే తాడాలేకుండా పటాకులు కాల్చి, స్వీట్లు పంచి 2026 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఆట, పాటలతో హోరెత్తించారు. ఇళ్లు, కాలనీ అంతాటా సందడి చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. బుధవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తనిఖీలు చేపట్టారు. కాగా, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు నమోదు చేశారు.నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి.

# వినూత్నంగా సిపి న్యూ ఇయర్ వేడుకలు

### వృద్ధాశ్రమంలో వృద్దులకు పరామర్శ
### నటి పావలా శ్యామలకు ఆత్మీయ పలకరింపు

**హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్):**

నూతన సంవత్సర వేడుకలను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ వినూత్నంగా జరుపుకొన్నారు. ఓ వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలను పరామర్శించారు. ఈ విషయాన్ని ఆయన 'ఎక్స్' వేదికగా షేర్ చేశారు. నూతన సంవత్సర వేడుకలంటే కేవలం సంబరాలు, హంగులే కాదు.. ఆత్మీయతను పంచుకోవడం, బాధ్యతను గుర్తుచేసుకోవడం. ఇదే సంకల్పంతో ఈ ఏడాది తొలి రోజును నిరాడంబరంగా, సేవా దృక్పథంతో ప్రారంభించాను. సహచర పోలీసు అధికారులతో కలిసి కార్ఖానాలోని ఆర్కే ఫౌండేషన్ వృద్ధాశ్రమాన్ని సందర్శించడం, అక్కడి 48 మంది పెద్దల యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం ఆనందాన్ని కలిగించింది. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామల గారిని పరామర్శించాను. కష్టకాలంలో ఉన్న ఆమెను ఆదుకుని, ఈ హెల్త్‌కేర్ సెంటర్‌లో చేర్పించిన తిరుమలగిరి ఏసీపీ రమేష్ చొరవ అభినందనీయం అని ప్రశంసించారు. గత 18 ఏళ్లుగా వేల మందికి ఉచిత వైద్యం, ఆశ్రయం కల్పిస్తున్న డాక్టర్ రామకృష్ణ సేవ స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా నాదొకటే విన్నపం.. వృద్ధాశ్రమాలు లేని సమాజం రావాలి. మనల్ని కంటికి రెప్పలా పెంచిన తల్లిదండ్రుల రుణం ఎంత సేవ చేసినా తీరనిది. ఆధునిక జీవనశైలి, ఒత్తిళ్ల సాకుతో వారిని వృద్ధాశ్రమాలకు పరిమితం చేయవద్దు. చరమాంకంలో వారికి కావాల్సింది ఆస్తులు కాదు.. పిల్లల ఆప్యాయత, నాలుగు తీపి మాటలు మాత్రమే. తల్లిదండ్రులను భారంగా కాకుండా.. బాధ్యతగా, దైవంగా భావిద్దాం. వారి సేవలోనే నిజమైన ఆనందాన్ని వెతుక్కుందాం. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు.

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్

**హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్) :**

2026 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్, జాయింట్ సీపీ (ట్రాఫిక్) డాక్టర్ గజరావు భూపాల్, డీసీపీలు, పోలీస్ సిబ్బందితో కలిసి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని ఆడిటోరియంలో కేక్ కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ముందస్తు ప్రణాళికతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విధులు నిర్వర్తించిన సిబ్బందిని ముందుగా సీపీ అభినందించారు. పోలీస్ సిబ్బంది అంకితభావంతో పోలీసు విధులు నిర్వర్తించాలన్నారు. అలాగే ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ప్రజలందరికీ సీపీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., బాలానగర్ డీసీపీ కె. సురేష్ కుమార్, ఐపీఎస్., మాదాపూర్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, ఎస్బీ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర, విమెన్ / చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహార్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ నజీర్‌కు పలువురు శుభాకాంక్షలు

**విజయవాడ,జనవరి1(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ లోక్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్ దంపతులు.. గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పటిష్ట చర్యలు

### ట్రాఫిక్ పోలీసుల విస్తృత ఏర్పాట్లు
### పలువురిపై కేసులు నమోదు

**హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్):**

సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 2026నూతన సంవత్సర వేడుకలుఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఇన్సిడెంట్ ఫ్రీ/ యాక్సిడెంట్ ఫ్రీ గా ప్రశాంతంగా ముగిశాయి. సైబరాబాద్ పోలీసుల ముందస్తు పకడ్బందీ ప్రణాళికలు, నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి. డిసెంబర్ 31 న్యూ ఇయర్ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ యం. రమేష్ తన కార్యాలయం నుంచే అత్యున్నత స్థాయిలో నేరుగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులకు ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు జారీ చేశారు. సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) డాక్టర్ గజరావు భూపాల్,లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన డీసీపీలు రాత్రంతా క్షేత్రస్థాయిలోనే ఉండి విధులు నిర్వర్తించారు. ట్రాఫిక్ సజావుగా సాగడం, నిబంధనల కట్టుదిట్టమైన అమలు, ప్రజలు సురక్షితంగా వేడుకలు జరుపుకునేలా విస్తృత చర్యలు చేపట్టారు.రోడ్డు ప్రమాదాలు, ఇతర అనుకోని సంఘటనలు జరగకుండా నివారించేందుకు డిసెంబర్ 31 రాత్రి నుంచి 2026 జనవరి 1 ఉదయం వరకు మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై సైబరాబాద్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. సైబరాబాద్ పోలీసులు 55 బృందాలతో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మద్యం మత్తులో వాహనాలు నడిపిన 928 మందిని గుర్తించి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేశారు. వాహనాల వారీగా చూస్తే..మద్యం మత్తులో పట్టుబడిన వారిలో 695 ద్విచక్ర వాహనాలు, 31 మంది త్రిచక్ర వాహనాలు, 199ఫోర్ వీలర్ వాహనాలు, 3 భారీ వాహనాల డ్రైవర్లు ఉన్నారు. నిందితుల డ్రైవింగ్ లైసెన్సులను స్వాధీనం చేసుకుని సంబంధిత ఆర్‌టీఏలకు పంపనున్నట్లు పోలీసులు తెలిపారు. మియాపూర్, ఆర్‌సీ పురం, రాయదుర్గం, గచ్చిబౌలి, కుకట్‌పల్లి, మేడ్చల్, నార్సింగి, రాజేంద్రనగర్,కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా కేసులు నమోదయ్యాయి. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగాసైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల విస్తృత ప్రణాళికలు కారణంగా సైబరాబాద్ పరిధిలో ఎక్కడా పెద్ద రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోలేదని పోలీసులు వెల్లడించారు.న్యూ ఇయర్ సందర్భంగా వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో సైబరాబాద్ పోలీసులు, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులసమన్వయంతో డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి ఉచిత షటిల్ సేవలను ఏర్పాటు చేశారు. సమీప మెట్రో స్టేషన్లు,నిర్దేశిత క్యాబ్ పికప్ పాయింట్లకు ఈ సేవలు అందించడంతో వేడుకల ప్రాంతాల్లో రద్దీ గణనీయంగా తగ్గింది.ఫలితంగా కీలక రహదారి మార్గాల్లో రాత్రి 2 గంటల వరకు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గింది. మద్యం సేవించి వాహనాలు నడపడంపై 'జీరో టాలరెన్స్' విధానంలో భాగంగాప్రత్యేక దృష్టితో డ్రంక్ డ్రైవింగ్ చర్యలు ఏడాది పొడవునా కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజా భద్రతా దృష్ట్యా రోడ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రమాదకరమైన చర్యలకు దూరంగా ఉండాలని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ విద్ఆయవిధానంలో భాగస్వామ్యం చేయాలి

### మంత్రి శ్రీధర్ బాబుకు టి సాట్ సిఇవో వినతి


హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్):తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే 'నూతన విద్యా విధానం' లో టి-సాట్ నెట్‌వర్క్ ను భాగస్వామిని చేసే విధంగా చూడాలని ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి 'నూతన విద్యావిధానంలో టి-సాట్ భాగస్వామ్యం' పేరుతో టి-సాట్ రూపొందించిన విధి విధానాల ప్రణాళిక డాక్యుమెంట్ ను సీఈవో అందచేశారు. విద్యా శాఖకు సంబంధించి ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యతో పాటు యూనివర్సిటీ స్థాయిలోనూ టి-సాట్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి మంత్రికి తెలిపారు. విద్యా ఛానళ్ల ప్రసారాల్లో 39 వేల వీడియోలు కలిగి 140 మిలియన్ వ్యూస్ తో దేశంలోనే టి-సాట్ మొదటి స్థానంలో నిలిచి, తెలంగాణలోని సుమారు 80 శాతం చదువరులకు వివిధ రకాల కార్యక్రమాలతో చేరువైందని వివరించారు. ఆధునిక సమాజంలో పూర్తిగా డిజిటల్ మీదే విద్యా వ్యవస్థ ఆదారపడే అవకాశాలున్నందున భవిష్యత్ ను ఆలోచించి టి-సాట్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని వేణుగోపాల్ రెడ్డి మంత్రికి వివరించారు. ఇటీవలి కాలంలో 'ఆన్వల్ స్టూడెంట్ కాంపిటషన్స్-2025' పేరుతో టి-సాట్ నిర్వహించిన పోటీలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధికార యంత్రాంగాన్ని భాగస్వాములను చేయడమే అందుకు ఉదాహారణ అని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించబోయే నూతన విద్యా విధానంలో టి-సాట్ ను సైతం భాగస్వామిని చేస్తే డిజిటల్ కంటెంట్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి టి-సాట్ డిజిటల్ సహకారాన్ని అందించడానికి సిద్దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటి శాఖ పరిధిలో ఉన్న టి-సాట్ నూతన విద్యావిధాన రూపకల్పనంలో భాగస్వామిని చేసేలా చూడాలని కోరారు.

# ప్రజలకు న్యూ ఇయర్ విషెస్ చెప్పిన చంద్రబాబు

**హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడి**

**అమరావతి,జనవరి1(జై భీమ్ న్యూస్):**

రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రప్రజలకు 2026 సంవత్సరంలో రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం చేరుకోవడంలో ఈ ఏడాది మరెన్నో అడుగులు పడాలని ఆకాంక్షించారు. 2025లో కూటమి ప్రభుత్వ పాలన మరిచిపోలేని విజయాల్ని అందించిందన్నారు. ఎన్నో మైలురాళ్లను చేరుకుందని.. అనేక సంక్షేమ, అభివృద్ధి పనులకు నాంది పలికిందని గుర్తు చేశారు. ఇది ఒక సంవత్సరం కాదు.. నాటి విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు అని అభివర్ణించారు. ఎన్నో సంక్షోభాలు, సమస్యలు, సవాళ్లను అధిగమించా మని చెప్పారు. 2026లోనూ ఇదే స్ఫూర్తి కొనసాగనుందన్నారు. ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని చెప్పారు.మరోవైపు సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లో 2026లో తొలి సూర్యోదయం అరకు లోయ నుంచి అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. అరకు లోయలో సూర్యోదయం వీడియోలు సీఎం చంద్రబాబు నాయుడు పోస్ట్ చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిబద్ధులైన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, వారి నేతృత్వంలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న మంత్రివర్గ సహచరులకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాసన మండలి ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్, శాసన సభాపతి, ఉప సభాపతి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అందరం సమష్టిగా అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలన రథం సక్రమ మార్గంలో పరుగులు తీయడంలో భాగస్వాములైన చీఫ్ సెక్రటరీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ముఖ్యకార్యదర్శులు, హెచ్ ఓ డీలు, జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, ఇతర ఐఏఎస్ అధికారులు, రాష్ట్ర సచివాలయ అధికారులు, ఉద్యోగులు, జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉద్యోగులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మేలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి అందరూ మరింత అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల ప్రమోషన్లు పొందిన ఐఏఎస్ అధికారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమైన డీజీపీ, ఏడీజీ, ఐజీలు, రేంజ్ డీఐజీలు, సిటీ పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఏఎస్పీలు, డివిజన్, సర్కిల్ అధికారులు, ఎస్సైలు, కానిస్టేబుల్స్, రిజర్వ్, బెటాలియన్ సిబ్బంది, హోమ్ గార్డులకి మనస్ఫూర్తిగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విపత్తు నిర్వహణ దళాలు, అగ్నిమాపక సిబ్బందికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు.



# భారీగా పెరిగిన ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయలు ధరలు

**న్యూఢిల్లీ,జనవరి1(జై భీమ్ న్యూస్):**

విమానాల్లో వినియోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలను ప్రభుత్వరంగ చమురు కంపెనీలు భారీగా తగ్గించాయి. విమానయాన రంగానికి ఊరట కల్పిస్తూ ఏటీఎఫ్ ధరలో 7.3 శాతం మేర కోత పెట్టాయి. అదే సమయంలో కమర్షియల్ సిలిండర్ ధరలను రూ.111 చొప్పున పెంచాయి. నెలవారీ మదింపులో భాగంగా అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలు ఈ ధరల సవరణ చేపట్టాయి. పెరిగిన ధరలు నేటినుంచే అమల్లోకి రానున్నాయి. ధరల సవరణ తర్వాత దిల్లీలో ఏటీఎఫ్ ధర కిలో లీటరుకు రూ.7,353.75 తగ్గి రూ.92,323.02కి చేరింది. అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో వరుసగా మూడుసార్లు ఏటీఎఫ్ ధరలను పెంచుతూ వచ్చాయి. చమురు కంపెనీల తాజా నిర్ణయంతో విమానయాన సంస్థలపై ఆర్థికంగా భారం తగ్గనుంది. విమానాలు నడిపేందుకు అయ్యే మొత్తం ఖర్చులో ఏటీఎఫ్‌దే 40 శాతం వాటా. స్థానిక ట్యాక్సుల కారణంగా ఏటీఎఫ్ ధర దేశంలోని ఒక్కో నగరంలో ఒక్కోలా ఉంటుంది. మరోవైపు 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధరను చమురు కంపెనీలు రూ.111 చొప్పున పెంచాయి. తాజా నిర్ణయంతో దిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1,691.50కి చేరింది. గత రెండు నెలలుగా ఈ ధరలను చమురు కంపెనీలు తగ్గించుకుంటూ వచ్చాయి. ధరల పెంపు నిర్ణయంతో హోటళ్లు, రెస్టరంట్లపై భారం పడనుంది. అదే సమయంలో ఇంట్లో వాడే ఎల్‌పీజీ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు. చివరిసారిగా 2025 ఏప్రిల్‌లో రూ.50 చొప్పున పెంచాయి. అంతర్జాతీయ ధరలు, రూపాయి మారకం విలువ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఐఓసీ, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం ఏటీఎఫ్, ఎల్‌పీజీ ధరలను ప్రతినెలా ఒకటో తేదీన సవరిస్తుంటాయి.

# న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం

**హైదరాబాద్‌లో బిర్యాని తిని ఒకరు మృతి**

**హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 31 రాత్రి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా జరుపుకున్నారు. పబ్బులు, క్లబ్బులు, ఫామ్ హౌస్, రిసార్ట్స్ కొంతమంది సొంత రూముల్లో న్యూ ఇయర్ సంబరాలు చేసుకున్నారు. కొత్త ఏడాదిలో కొన్నిచోట్ల విషాదాలు చోటు చేసుకున్నాయి. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా బిర్యాని తిని ఒకరు మృతి చెందగా, 15 మంది తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషాద ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్‌లో జరిగింది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా 17 మంది మద్యం సేవించి చిల్ అయ్యారు. బిర్యానీ తిన్న పాండు(53) అస్వస్థతకు గురై చనిపోయాడు. మరో 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. వాళ్లందరినీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తు న్నారు. ఇదిలా ఉంటే.. హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అనుమానితులను తనిఖీలు చేశారు. ఈ క్రమంలోనే నార్సింగ్‌లో డ్రగ్స్‌తో ఇద్దరు యువకులు పట్టుబడ్డారు. రాజమండ్రికి చెందిన శ్రీనివాస్ కళ్యాణ్, గోవాకు చెందిన విజయ్ డ్రగ్స్ తీసుకున్నారని,వారిని టెస్ట్ చేయగా పాజిటీవ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

# రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం

**150 కేజీల అమ్మోనియం నైట్రేట్ సీజ్**

**జయపుర,జనవరి1(జై భీమ్ న్యూస్):**

రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు. అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ప÷-లోజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కొత్త ఏడాదిలోనూ ధరల పరుగుల

**స్వల్పంగా పెరిగిన బంగారం..తగ్గిన వెండి**

**హైదరాబాద,జనవరి1(జై భీమ్ న్యూస్):**

కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది. వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్ పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడింగ్ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.

# చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

**పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు**

**హైదరాబాద,జనవరి1(జై భీమ్ న్యూస్):**

ఏపీ, తెలంగాణా రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొంగమంచు కురియడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహిర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కొస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.



# పబ్బసులపై ఈగిల్ టీమ్‌ల దాడులు

**డ్రగ్స్ వాడిన డిజెల అరెస్ట్**

**హైదరాబాద్,జనవరి1(జై భీమ్ న్యూస్):**

భాగ్యనగరంలో డ్రగ్స్ వినియోగంపై ఈగల్ టీమ్ కఠిన చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో పబ్బులపై నిర్వహించిన ఆకస్మిక సోదాల్లో డ్రగ్స్ వినియోగాన్ని గుర్తించారు. సిటీలోని నాలుగు ప్రముఖ పబ్బుల్లో ఈగల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఐదుగురు డీజేలు డ్రగ్స్ తీసుకొని మ్యూజిక్ ఆపరేట్ చేస్తున్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అధికారుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బఫెలో వైల్డ్ వింగ్స్, షెర్లాక్ ఇల్యూషన్, వేవ్ పబ్‌లలో పనిచేస్తున్న డీజేలు డ్రగ్స్ ప్రభావంలో మ్యూజిక్ నిర్వహిస్తున్నారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో శ్రీధర్, డేవిడ్, తన్వీర్ సింగ్, మణిభూషణం, రవికృష్ణ అనే ఐదుగురు డీజేలను పోలీసులు అరెస్ట్ చేశారు. పబ్బుల్లో యువతను ఆకర్షించే విధంగా డీజేలు డ్రగ్స్ వినియోగిస్తూ మ్యూజిక్ ప్లే చేస్తున్నారని తెలిపారు. పబ్బుల సంస్కృతిలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భాగ్యనగరంలో డ్రగ్స్ రహిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా తమ సోదాలు కొనసాగుతాయని ఈగల్ అధికారులు స్పష్టం చేశారు. పబ్బుల నిర్వాహకుల పాత్రపై కూడా విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ఈ ఘటన నేపథ్యంలో నగరంలోని పబ్‌లపై అధికారులు మరింత నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉజ్జయిని మహాకాళేశ్వర్‌డి సేవలో స్మృతి మంథాన

**భస్మహారతితో పాల్గొన్న మహిళా జట్టు సభ్యలు**

**ఉజ్జయిని,జనవరి1(జై భీమ్ న్యూస్):**

భారత మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన తన సహచరులైన షెఫాలీ వర్మ, రేణుకాసింగ్ ఠాకూర్, స్నేహ్ రాణా, రాధా యాదవ్, అరుధంతిరెడ్డి తదితరులతో కలిసి ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ దేవాలయాన్ని సందర్శించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అలాగే భస్మ హారతికి హాజరయ్యారు. భారత మహిళల జట్టు తాజాగా శ్రీలంకతో జరిగిన అయిదు టీ20ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన విషయం తెలిసిందే. తిరువనంతపురం వేదికగా జరిగిన చివరి టీ20లో టీమ్‌ఇండియా 15 పరుగుల తేడాతో విజయం సాధించింది. టీ20ల్లో ఓ జట్టు ఇలా 5-0 తేడాతో సిరీస్ గెలవడం ఇది కేవలం మూడోసారి మాత్రమే. ఇంతకుముందు 2019లో వెస్టిండీస్, 2024లో బంగ్లాదేశ్ ఈ ఫీట్ సాధించాయి. స్వదేశంలో ÷నైల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి, వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకున్న తర్వాత టీమ్‌ఇండియా ఈ టీ20 సిరీస్‌ను గెలుచుకొని రికార్డ్ సృష్టించింది. భారత జట్టు ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాలో, మేలో ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. తర్వాత ఇంగ్లాండ్ వేదికగా.. జూన్ 12 నుంచి జులై 5 వరకు టీ20 వరల్డ్ కప్ 2026 జరగనుంది. ఇప్పటికే వన్డే వరల్డ్‌కప్‌ను సొంతం చేసుకున్న టీమ్‌ఇండియా పొట్టి కప్‌ను కూడా కైవసం చేసుకోవాలని చూస్తోంది.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**నేటినుంచి జిల్లాల వారిగా పాస్ పుస్తకాల అందజేత**

**మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడి**

**అమరావతి,జనవరి1(జై భీమ్ న్యూస్):**



పాస్ పుస్తకాల పంపిణీపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు. శు క్రవారం నుంచి జిల్లాల వారిగా పాస్ పుస్తకాలను అందజేస్తామని ప్రకటించారు. ఆయా మండలాల వారీగా ఓ షెడ్యూల్ ఇస్తామని స్పష్టం చేశారు. ఆ పాస్ పుస్తకాల్లో తప్పులు ఉంటే వెంటనే తెలియ చేయాలని, ఇంటికి వచ్చి అధికారులు సరి చేస్తారని చెప్పుకొచ్చారు. రెవెన్యూ క్లినిక్‌లు అన్ని జిల్లాల్లో విస్తరించి భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని వివరించారు. ఈ సంవత్సరం భూమి నామ సంవత్సరంగా ఉంటుందని వెల్లడించారు. సమస్యలు పరిష్కారం అవ్వడంతో పాటు తప్పు చేసిన వారిని శిక్షిస్తామని హెచ్చరించారు. నూతన సంవత్సరం వేళ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 5 రకాల భూములను 22ఏ జాబితా నుంచి తొలగించింది. ఈ మేరకు నూతన సంవత్సరంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తొలి సంతకం చేశారు. మిగిలిన 4 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ భూములను 22ఏ జాబితా నుంచి పూర్తిగా తొలగించినట్లు మంత్రి చెప్పారు. ప్రైవేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు దానిని సుమోటోగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధించిన పత్రాలు ఉంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగించాలన్నారు. స్వాతంత్య్ర సమరయోధుల భూములను కూడా 22ఏ నుంచి తొలగించాలని ఆదేశించారు. రైతులు, భూ యాజమానుల హక్కులను రక్షించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అన్నారు

# వైకాపా కంటే మావోలు బెటర్: కళా వెంకట్రావ్

**విజయనగరం,జనవరి1(జై భీమ్ న్యూస్):**

వైసీపీ నేతల కంటే మావోయిస్టులే నయం అంటూ చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు మండిపడ్డారు. నక్సల్స్ సిద్దాంతం కోసం పోరాడితే, వైసీపీ నాయకులకు సిద్ధాంతమే లేదు. కేవలం బెదిరింపులకు పాల్పడడమే వారి లక్ష్యం కళా వెంకటరావు ధ్వజమెత్తారు. విజయనగరం జడ్పీ అతిథి గృహంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణపై నిప్పులు చెరిగారు. పీపీపీ పద్ధతిలో వైద్య కళాశాలల నిర్మాణ, నిర్వహణకు ముందుకు వచ్చిన వారిని, అభివృద్ధి పనులు చేయడానికి ఆసక్తి చూపుతున్న కాంట్రాక్టర్లను బెదిరిస్తూ రాజ్యాంగేతర శక్తులుగా తయారయ్యారని మండిపడ్డారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem



# పవన్ ఫ్యాన్స్‌కు న్యూ ఇయర్ సర్‌ప్రైజ్..

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు అదిరిపోయే న్యూ ఇయర్ సర్‌ప్రైజ్ వచ్చింది. పవన్ 32వ చిత్రాన్ని ఇవాళ అధికారికంగా ప్రకటించారు. టాలీవుడ్ స్టైలిష్ ఫిల్మ్ మేకర్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ భారీ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత రామ్ తాళ్ళూరి నిర్మించనున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు ప్రముఖ రచయిత వక్కంతం వంశీ కథను అందిస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థపై ఈ సినిమాను నిర్మిస్తారని వార్తలు వచ్చాయి. అయితే, తాజాగా బ్యానర్ మారుస్తూ నిర?యం తీసుకున్నారు. 'జైత్ర రామ మూవీస్' అనే కొత్త బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్.01గా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందరరేగా నిర్మాత రామ్ తాళ్ళూరి స్పందిస్తూ.. "జైత్ర రామ మూవీస్ సంస్థపై ప్రొడక్షన్ నంబర్ 1గా నా డ్రీం ప్రాజెక్ట్ మొదలు పెడుతున్నాను. మన ప్రియతమ పవర్ స్టార్ ఆశీసులతో, ఆయన పేరు పెట్టిన బ్యానర్ మీద సినిమా చేయడం ఆనందంగా ఉంది. సురేందర్ రెడ్డి, వక్కంతం వంశీతో కలిసి సినిమా చేస్తున్నందుకు, ఈ డ్రీం ప్రాజెక్ట్ నిర్మిస్తున్నందుకు గర్వంగా ఉంది" అని ట్వీట్ చేశారు. మరోవైపు హరీశ్ శంకర్ దర్శకత్వంలో పవన్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ ఏడాదిలోనే ఆ సినిమా కూడా విడుదల కానుంది.

# ప్రభాస్ ఫ్యాన్స్‌కు 'ది రాజా సాబ్' న్యూ ఇయర్ స్పెషల్ గిఫ్ట్



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ప్రతిషా'త్మక చిత్రం 'ది రాజా సాబ్'. సంక్రాంతి కానుకగా ఈ నెల 9న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. విడుదలకు మరో ఎనిమిది రోజుల సమయం మాత్రమే ఉండటంతో చిత్ర బ ృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా నూతన సంవత్సరం సందరరేగా ప్రభాస్ అభిమానులకు చిత్ర యూనిట్ ఓ మ్యూజికల్ సర్ ప్రైజ్ ఇచ్చింది. క్రిస్మస్ సందరరేగా ప్రోమోతో ఆకట్టుకున్న 'రాజే యువరాజే' పాట ఫుల్ లిరికల్ వీడియోను న్యూ ఇయర్ గిఫ్ట్‌గా మేకర్స్ తాజాగా విడుదల చేశారు. "రాజే యువరాజే.. కొలిచేటి తొలి ప్రేమికుడే.. నడిపించేది అతడే" అంటూ సాగే ఈ మెలోడీ సాంగ్ వినసొంపుగా ఉంది. తమన్ స్వరపరిచిన ఈ ట్యూన్ చాలా ఫ్రెష్‌గా ఉందంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇండియాలోనే బిగ్గెస్ట్ హారర్ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించిన్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇది డార్లింగ్ కెరీర్‌లోనే ఇది తొలి హారర్ జోనర్ చిత్రం కావడం విశేషం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో సంజయ్ దత్, బ్రహ్మానందం, సముద్రఖని వంటి భారీ తారాగణం నటించింది. ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా దర్శకుడు మారుతి ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని, సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద రికార్డులు స ృష్టించడం ఖాయమని చిత్ర బ ృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

# ఆ సమయంలో ఆత్మహత్య చేసుకోవాలనిపించింది: దర్శకుడు శ్రీనివాస్ మన్నె

బుక్‌మైషోలో 'ఈషా' చిత్రంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన సమయంలో తనకు ఆత్మహత్య చేసుకోవాలనిపించిందని దర్శకుడు శ్రీనివాస్ మన్నె సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని చూసి బాగుందని చెప్పినా, బుక్‌మైషోలో మాత్రం ప్రతికూల ఫలితాలు కనిపించడంతో ఆ సమయంలో ఆత్మహత్య చేసుకోవాలని అనిపించిందన్నారు. అయితే, చివరికి ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవ్వడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన 'ఈషా' సినిమా సక్సెస్ మీట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. త్రిగుణ్, అఖిల్ రాజ్, హెబ్బా పటేల్, సిరి హనుమంతు ప్రధాన పాత్రల్లో శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో తెరకెక్కిన 'ఈషా' చిత్రాన్ని పి. హేమ వెంకటేశ్వరరావు నిర్మించగా, కేఎల్ దామోదర్ ప్రసాద్ సమర్పించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాసు, వంశీ నందిపాటి ద్వారా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఈ సినిమా సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన నిర్మాత డి. సురేశ్ బాబు మాట్లాడుతూ చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా ఏమీ లేదని, కంటెంట్ బాగుంటే ఏ సినిమానైనా ప్రేక్షకులు ఆదరిస్తారన్నారు. ప్రేక్షకులు పెట్టే డబ్బుకు, వెచ్చించే సమయానికి తగిన కథను మనం అందిస్తున్నామా? లేదా? అనేది దర్శక నిర్మాతలు ఆలోచించాలన్నారు. నిజాయతీగా కష్టపడితే మనం ఎప్పుడూ విఫలం కామని, 'ఈషా' విజయంతో అది మరోసారి నిరూపితమైందన్నారు. నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ అన్ని సినిమాలు అందరికీ నచ్చాలని లేదని, ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చకపోతే ఐదు రోజుల్లో ఆరు కోట్ల గ్రాస్ వచ్చేది కాదని అన్నారు.



# త్రివిక్రమ్‌పై మరోసారి విరుచుకుపడ్డ పూనమ్ కౌర్!

ప్రముఖ సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌ను ఉద్దేశించి నటి పూనమ్ కౌర్ మరోసారి సోషల్ మీడియా వేదికగా సంచలన ఆరోపణలు చేశారు. ఆయన మహిళలకు తీవ్రమైన మానసిక క్షోభను మిగిల్చే ఒక "దుర్మార్గుడు" అని, ఎలాంటి పరిణామాలు ఎదుర్కోకుండా తప్పించుకో గలుగుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనికి కొన్ని మీడియా సంస్థలు, 'మా' (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) వంటి పరిశ్రమ సంఘాలు అండగా నిలవడమే కారణమని ఆమె ఆరోపించారు. డిసెంబర్ 30, 2025లో ఆమె చేసిన ఈ పోస్ట్, టాలీవుడ్‌లో చాలాకాలంగా ఉన్న వివాదాన్ని మళ్ళీ తెరపైకి తెచ్చింది. 2001లో వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్' సినిమా రీ-రిలీజ్ ప్రమోషన్‌లో భాగంగా దర్శకుడు త్రివిక్రమ్ మాట్లాడిన వీడియోపై పూనమ్ స్పందించారు. ఆ వీడియోలో త్రివిక్రమ్.. డబ్బు, కీర్తి కంటే గౌరవాన్ని తెచ్చిపెట్టే సినిమాల గురించి తాత్వికంగా మాట్లాడారు. దీనిపై స్పందిస్తూ పూనమ్ , "ఆయనో దుర్మార్గుడు. మహిళలను మానసిక క్షోభకు గురిచేసి ఏమీ ఎరగనట్టు వెళ్ళిపోగలడు. ఎందుకంటే మీలాంటి మీడియా సంస్థలు, 'మా' అసోసియేషన్ అతనికి మద్దతిస్తున్నాయి. అతని లాంటి వారిని జవాబుదారీ చేయకుండా వదిలేస్తున్నాయి," అని పోస్ట్ చేశారు. ఇలాంటి వ్యక్తులు మహిళలను వేధిస్తూ వారిని మానసికంగా కుంగదీస్తున్నారని, చిన్న చిన్న విషయాలకు స్పందించే 'మా' అసోసియేషన్ ఇలాంటి తీవ్రమైన అన్యాయాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గత కొన్నేళ్లుగా పూనమ్ కౌర్, త్రివిక్రమ్‌పై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. త్రివిక్రమ్ చర్యల వల్లే తన కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితం కూడా దెబ్బతిన్నదని, వ ృత్తిపరంగా, రాజకీయంగా నష్టపోయానని ఆమె గతంలో పలుమార్లు ఆరోపించారు. త్రివిక్రమ్‌కు అత్యంత సన్నిహితుడైన నటుడు, రాజకీయ నాయకుడు పవన్ కల్యాణ్ గురించి కూడా ఆమె కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 2024లో జానీ మాస్టర్‌పై వచ్చిన ఆరోపణల సమయంలో కూడా, తాను గతంలో త్రివిక్రమ్‌పై చేసిన ఫిర్యాదులను 'మా' అసోసియేషన్ పునఃపరిశీలించాలని ఆమె డిమాండ్ చేశారు. తాజా పోస్ట్‌తో ఈ వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. పరిశ్రమలో మహిళలపై జరుగుతున్న వేధింపుల గురించి ధైర్యంగా మాట్లాడుతున్నందుకు కొందరు ఆమెకు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు సరైన ఆధారాలు లేకుండా అస్పష్టమైన ఆరోపణలు చేయడం సరికాదని విమర్శిస్తున్నారు. పూర్తి వివరాలతో ఆమె జర్నలిస్టులను ఎందుకు సంప్రదించడం లేదని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ ఆరోపణలపై త్రివిక్రమ్ శ్రీనివాస్ వైపు నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్న పూనమ్ కౌర్, ఇటీవలే బీజేపీలో చేరారు.